పిడుగుపాటుకు రైతు మృతి

ప్రజాశక్తి- యర్రావారిపాలెం

తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలంలో పిడుగుపాటుకు బోడేవాండ్లపల్లి పంచాయతీ వడ్డిపల్లికి చెందిన రైతు కోటకొండ రమణ (55) శుక్రవారం మృతి చెందారు. ఆయన పొలంలో పనిచేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. రమణ భార్య గతంలోనే మృతి చెందారు. ఆయనకు ఒక కుమార్తె ఉన్నారు. రమణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

పెండింగ్‌లో 22 లక్షల ఆధార్ అప్‌డేట్స్

- గ్రామ,వార్డు సచివాలయాల శాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల ఆధార్ అప్‌డేట్స్ పెండింగ్‌లో ఉన్నాయని, బయోమెట్రిక్ పెండింగ్‌లో ఉన్న వారందరూ తమ శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక శిబిరాల్లో తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయాలశాఖ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, పిల్లలు 5, 15 ఏళ్ల వయసులో వారి బయోమెట్రిక్ డేటాను అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని పేర్కొంది. అప్‌డేట్ కోసం 5 నుంచి 7 ఏళ్ల మధ్య ఒకసారి చేస్తే ఉచితమని, 15 నుంచి 17 ఏళ్ల మధ్య అప్‌డేట్ ఒకసారి చేస్తే ఉచితమని, 17 ఏళ్ల పైబడిన పిల్లలుంటే రూ.100 చెల్లించి అప్‌డేట్ చేసుకోవాలని పేర్కొంది.

'బర్డ్' డైరెక్టర్‌గా డాక్టర్ జి జగదీశ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్‌గా ప్రముఖ ఆర్థోపెడిషన్ డాక్టర్ జి జగదీష్ మరోసారి నియమితులయ్యారు. ఈ మేరకు టిటిడి ఇఒ శ్యామలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జగదీష్ డైరెక్టర్‌గా పనిచేసి బర్డ్ ఆస్పత్రికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు. దీంతో దేశ నలుమూలల నుంచి ఆర్థో వైద్యసేవల కోసం రోగులు బర్డ్‌కు వచ్చి చికిత్సలు పొందేవారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బర్డ్ ఆస్పత్రి అభివృద్ధి కోసం డాక్టర్ జగదీష్‌ను మళ్లీ తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. ఈ నేపథ్యంలో ఆయనకు మరోసారి డైరెక్టర్ పదవి వరించింది. త్వరలోనే ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

కనీస వేతనం చెల్లించాలి

- ప్రమాదబీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా తల్లీ బిడ్డ సంరక్షణ డ్రైవర్ల ఆందోళన

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న తల్లీ బిడ్డల సంరక్షణ డ్రైవర్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

తల్లీ బిడ్డల సంరక్షణ డ్రైవర్లు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు. తల్లీబిడ్డల సంరక్షణ కోసం నిరంతరాయంగా శ్రమిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ (102) ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన ధర్నా చేశారు. బకాయి వేతనాలు ఇవ్వాలని, వాహనాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, ప్రమాదబీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ వాటా యాజమాన్యం చెల్లించాలని నినదించారు. వీక్లీ ఆఫ్‌లు, పండగలు, జాతీయ సెలవులు అమలు చేయాలని కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందించారు.

కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర సలహాదారుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. గర్భిణి, బాలింతల ఇంట్లో వెలుగులు నింపే తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సిబ్బంది కంట కన్నీళ్లే మిగులుతున్నాయన్నారు. అరబిందో యాజమాన్యం వాహన డ్రైవర్లకు వేతనం రూ.8,800 మాత్రమే చెల్లిస్తోందని, యాజమాన్యం వాటాగా చెల్లించాల్సిన పిఎఫ్ డబ్బులను సైతనం ఉద్యోగుల దగ్గర నుండే వసూలు చేస్తోందని తెలిపారు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులతో అల్లాడిపోతున్నారని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు. కడప కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ కింద పని చేస్తున్నారని తెలిపారు. వీరంతా ప్రస్తుతం అరబిందో (ఎఇఎంఎస్) సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖకు సేవలందిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విశాఖ, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు నిర్వహించారు. అనంతరం ఆయా జిల్లాల్లో కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశారు. తల్లీబిడ్డల సంరక్షణ కోసం నిరంతరాయంగా శ్రమిస్తున్న తమకు మాత్రం సంరక్షణ లేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సంధ్యాలలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి జెసికి వినతిపత్రం అందించారు.

అంబేద్కర్ సర్కిల్ ఎదుట సిపిఎం నాయకులు నిరసన

కడప 'ఉక్కు'పై మోడీ ప్రకటన చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

అమరావతి పర్యటన సందర్భంగా వెలగపూడికి వస్తోన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై స్పందించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం కడప జిల్లా అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి ఎ రామ్మోహన్ మాట్లాడుతూ విభజన చట్టంలో స్పష్టంగా కడప ఉక్కు నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్న విషయం గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ సంకీర్ణ ప్రభుత్వాలే అధికారంలో కొనసాగుతున్న నేపథ్యంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టడం పెద్ద కష్టమేమీ కాదని తెలిపారు. గతంలో కడప జిల్లా పరిషత్ ఆవరణలో టిడిపి నేతలు ఉక్కు దీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేసిన టిడిపి కూటమి నేతలు అధికారంలోకి వచ్చి ఏడాది గడిస్తున్నా ఇంకా స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగం, కరువు విలయతాండవం చేస్తున్న పరిస్థితుల్లో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కీలకమైందని పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమ నిర్మాణం వల్ల ప్రత్యక్షంగా 25 వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కడప జిల్లాలో శంకుస్థాపనల ఉక్కు పరిశ్రమ కావాలనుకోవడం లేదని, నిర్మాణం పూర్తి చేసిన ఉక్కు పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రరెడ్డి, కుమారస్వామిరెడ్డి, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య, హరిచంద్రరెడ్డి, సాంబ శివారెడ్డి, నరసింహ, గోవిందు, తిమ్మయ్య, సరిత, జార్జి, శేఖర్, రసూల్, ఉదయ్, సురేంద్ర పాల్గొన్నారు.

'క్యూఆర్' కోడ్‌తో అభిప్రాయ సేకరణ

- నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన టిటిడి

ప్రజాశక్తి- తిరుమల

యాత్రికులకు మెరుగైన సేవలందించేందుకు టిటిడి ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై యాత్రకులు తమ అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ యాత్రికులు తమ పేరు, విభాగాన్ని (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైనవి) ఎంచుకోవాలి. అనంతరం అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో ఫార్మేట్‌ను ఎంచుకోవచ్చు. సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు/మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదుగా గుర్తించాల్సి ఉంటుంది. యాత్రికులు తమ అభిప్రాయాన్ని గరిష్టంగా 600 అక్షరాల పరిమితిలో టైప్ చేయవచ్చు. లేదా వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రాయం సమర్పించిన వెంటనే, 'మీ అభిప్రాయం విజయవంతంగా నమోదు చేయబడింది. మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు"అనే ధ్రువీకరణ సందేశం వస్తుంది. ఈ విధానం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చిందని, యాత్రికుల నుండి అందిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని టిటిడి పేర్కొంది.

ఆర్‌టిసి ఎమ్‌డికి సమ్మె నోటీసు అందజేత

- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ సమ్మెలో భాగంగా ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ప్రకటించింది. కార్యాచరణలో భాగంగా శుక్రవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి సమ్మె నోటీస్‌ను అందజేశారు. దేశంలోని రవాణారంగ కార్మికులు, ఎస్‌టియుల ఉద్యోగ కార్మికులు పాల్గొనాలని జాతీయ రోడ్డు రవాణా కార్మికుల కో-ఆర్డినేషన్ కమిటీ నిర్ణయించి పిలుపునిచ్చాయన్నారు. సమ్మెకు సంబంధించిన ప్రధాన డిమాండ్లను ఆయన మీడియాకు వివరించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎలక్ట్రిక్ బస్సుల సేకరణ, ఆపరేషన్ ఆర్‌టిసిలకు కేటాయించాలని, 11వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించి, పిఆర్‌సి ప్రక్రియను ప్రారంభించాలని, ఈలోగా 30 శాతం ఇంటరియమ్ రిలీఫ్ ఇవ్వాలన్నారు. ఆర్‌టిసిలో సహజ న్యాయ సూత్రాలను, న్యాయ ప్రమాణాలను అమలు చేయించాలని, ఉద్యోగ భద్రతకు తోడ్పడే 1/2019 సర్క్యులర్ అమలు కోసం నిర్దిష్ట ఆదేశాలివ్వాలని, ఆర్‌టిసి ఉద్యోగులందరికీ ఒపిఎస్ వర్తింపజేయాలని, సంస్థ ఉద్యోగుల విలీనం పేరుతో రద్దు చేసిన స్టాఫ్ రిటైర్‌మెంట్ బెనిఫిట్ స్కీమ్‌లను పునరుద్ధరించాలని, హయ్యర్ పెన్షన్‌పై సుప్రీంకోర్టు తీర్పును విధిగా అమలు చేయాలన్నారు. ఎపిఎస్ఆర్‌టిసిలో ఉన్న విధంగానే కేడర్ స్ట్రెంత్ కొనసాగించాలని, ఇంటి అద్దె అలవెన్స్‌లోని అన్యాయాన్ని సవరించాలన్నారు. రాష్ట్ర, జిల్లా, డిపో స్థాయిల్లో అసోసియేషన్లకు జాయింట్ మీటింగ్‌లు నిర్వహించాలని, గుర్తింపు ఎన్నికలు జరపాలని, ఆర్‌టిసి ఉద్యోగ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిల చట్టం 1950 ప్రకారం ఆర్‌టిసిలకు మూలధన సహకారాన్ని పునరుద్ధరించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నిట్ నం.20 నుండి 22/2025-26/ఎస్.ఇ/గి.స/డిబి/ తేది : 29.04.2025
విశాఖపట్నం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ సర్కిల్ అరకు డివిజన్ పరిధిలో 03 పనులకు అంచనా విలువ : రూ.36.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు ప్రారంభ తేది : 06.05.2025, సా.4 గం.ల తరువాత. టెండరు స్వీకరణకు చివరి తేది : 20.05.2025, సా.4.30 గం. వరకు. వివరాలను www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్ : 0891-2783210.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, గిరిజన సంక్షేమము, విశాఖపట్నం
DIPRNo: 16265/CL/ADVT/1/1/2021-22

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tender on "e" Procurement Platform for 1 No. of work with a total ECV of **Rs.2,86,22,968/-** with last date **15-05-2025.** For further details logon **to www.apeprocurement.gov.in**
Sd/-Metropolitan Commissioner, VMRDA

సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
(భారత ప్రభుత్వ సంఘం, విద్యుత్ మంత్రిత్వ శాఖ)
పోస్ట్ బాక్స్ నెం.8066, ప్రొఫెసర్ సర్.సి.వి. రామన్ రోడ్,
సదాశివనగర్ పోస్ట్ ఆఫీస్, బెంగళూరు-560080
ప్రకటన నెం.సి.పి.ఆర్.ఐ/ 06/2025
సి.పి.ఆర్.ఐ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా కింది పోస్టులను భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది:

పోస్టుల పేరు	పోస్టుల సంఖ్య	7వ సి.పి.సి పే మ్యాట్రిక్స్‌లో పే లెవల్	గరిష్ట వయోపరిమితి
సైంటిఫిక్ అసిస్టెంట్	4	లెవల్- 6	35
ఇంజనీరింగ్ అసిస్టెంట్	8	లెవల్- 6	35
టెక్నీషియన్ (గ్రేడ్.1	6	లెవల్- 2	28
జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్	1	లెవల్- 6	30
అసిస్టెంట్ గ్రేడ్- 2	23	లెవెల్- 4	30
అసిస్టెంట్ లైబ్రేరియన్	2	లెవల్- 4	30

ఆసక్తిగల అభ్యర్థులు అర్హత ప్రమాణాలు, విద్యా అర్హత, రిజర్వేషన్, అనుభవం, దరఖాస్తు ఫార్మాట్, ముఖ్యమైన సూచనలు మొదలైన వాటికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం సిపిఆర్ఐ వెబ్‌సైట్: https:/icpri.res.in కెరీర్ పేజీని చూడవచ్చు.
cbc 34104/12/0004/2526 చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

బొలేరో వాహనం బోల్తా

- నలుగురు మృతి
- 15 మందికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆత్మకూరు (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం ఎస్ఎన్ తండా సిద్దాపురం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మరో 15 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు జిల్లా ఆదోని పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఎవి రాములమ్మ కుటుంబంలో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన తమ పిల్లలతో కుటుంబ సభ్యులు, బంధువులు మొత్తం 25 మంది బొలేరో వాహనంలో శ్రీశైలం దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు మండలం సిద్దాపురం చెరువు దగ్గరకు రాగానే బొలేరో వాహన డ్రైవర్ సడన్‌గా బ్రేకులు వేయడంతో వాహనం బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న చంద్రమ్మ (35), శశికళ (40), గిడ్డయ్య (42), లక్ష్మి (28) సంఘటన స్థలంలో మృతి చెందారు. ప్రసన్న, కీర్తి, ప్రవీణ్ తేజ, రవిరాజు, వీణ, రంగస్వామి, గిరిధర్ కుమార్, హరి, గోపీచంద్, శిల్ప, హాసిని, వీరేష్ సహా మొత్తం 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఐదు సంవత్సరాలు చిన్న పిల్లలు సైతం ఉన్నారు. పరిస్థితి విషయంగా ఉండడంతో గిరిధర్ కుమార్‌ను మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు తరలించారు.

సిఐ రాము, ఎస్ఐ నారాయణరెడ్డి, తమ సిబ్బందితో వెళ్లి క్షతగాత్రులను హుటాహుటిన ప్రత్యేక వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక వైద్యశాలలో డాక్టర్ ఖాదర్ గోకవరం పిహెచ్‌సికి చెందిన డాక్టర్ కలిసి గాయపడ్డ వారికి వైద్యం చేశారు.

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - భీమునిపట్నం (విశాఖపట్నం)

సగం దేహం కాలపోయి ఓ మహిళ మృతి చెంది ఉండడం విశాఖ జిల్లాలో శుక్రవారం కలకలం రేపింది. భీమునిపట్నం మండలం దాకమర్రి గ్రామ శివారులోని ఫార్చ్యూన్ హిల్స్ పుడా లేఅవుట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. పెట్రోల్ పోసి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

భీమిలి పోలీసుల కథనం ప్రకారం.. శుక్ర వారం ఉదయం లేఅవుట్ వద్ద సుమారు 25 ఏళ్ల వివాహిత మృతదేహం ఉన్నట్టు అందిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. సుమారు ఐదు అడుగుల ఎత్తు, చామన ఛాయ రంగు కలిగిన మహిళ ముఖ భాగం, మెడ, కుడి చేయి భాగాలు కాలిపోయి ఉన్నట్టు గుర్తించారు. ఆమెను పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసి ఉంటారని భావించి ఆ దిశగా విచారణ సాగిస్తున్నారు. జొన్నాడ టోల్‌గేట్ వద్ద సిసి పుటేజీలను పరిశీలిస్తున్నారు. మృతురాలి మెడపై కత్తిగాట్లు ఉన్నట్టు తెలుస్తోంది. సంఘటనా స్థలాన్ని నార్త్ సబ్ డివిజన్ ఎసిపి అప్పలరాజు, స్థానిక సిఐ బి తిరుమలరావు, ఎస్ఐ జి హరీష్ తదితరులు పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తులో చేస్తున్నారు.

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013.
శాఖ చిరునామా : డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎన్‌బిఐ భవనం, విజయవాడ-520008
స్థిరాస్తి యొక్క విక్రయం కొరకు నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం నోటీసు
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారుసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం **20.05.2025**న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి **"ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది"** ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం **20.05.2025**న **మ. 2గం.లకు .** ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రస్: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్,** డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎన్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **19.05.2025, సా. 5గం.ల లోపు** సమర్పించాలి. క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బయానా మొత్తం	స్వాధీనతా విధానం	నాటికి బకాయి
3.	TCHHL0456 0001002153 05	శ్రీ.అచ్చిబాబు ఉరుకుటి, శ్రీమతి.ఉరుకుటి బుచ్చమ్మ, శ్రీ. ఉరుకుటి జయంత్	రూ.58,36,704/- (యాభై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు 09.09.2024	రూ. 80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	భౌతికం	రూ.63,14,435/- (అరవై మూడు లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) మియు 25.04.2025

స్థిరాస్తి వివరణ : విశాఖపట్నం జిల్లా మరియు ఆనందపురం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, తాళ్లవలస గ్రామం మరియు పంచాయతీ యొక్క సర్వే నం.3/2పి, 3/3, 6/4ఎ, 6/4బి, 6/5, 13/2పి ద్వారా కవర్‌చేయబడి ఉదా ద్వారా ఆమోదించబడిన లే అవుట్‌లో "గ్రీనియస్ గార్డెన్" యొక్క ఎల్.పి.నం.102/2016, శ్రీ.ఉరుకుటి అచ్చిబాబు మరియు శ్రీమతి.ఉరుకుటి జయంత్ పేరు మీద ఉన్న వైడ్ సెట్టిల్‌మెంట్ డీడ్ నం.2785/2023 ప్లాట్ నం.76 మొత్తం ఆస్తెట్ కొలిచే పరిధి 413.88 చ.గ.లు. లేదా 346.05 చ.మీ.లు. మరియు క్రింది విధమైన **సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నం.91 నుండి 93- 88 అ.లు., **దక్షిణం :** లే అవుట్ సరిహద్దు 50 అ.లు., **పడమర :** 40 అ.లు. లే అవుట్ రోడ్డు 61 అ.లు., **ఉత్తరం :** ప్లాట్ నం.77- 50 అ.లు.

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయకూడదు, సంపాదించకూడదు లేదా సంపాదించడానికి ప్రయత్నించకూడదు.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను :
గమనిక : ఇ-వేలం 20.05.2025న **మ.2.00 గం.ల నుండి 3.00 గం.ల మధ్యన ప్రతి 5 నిమిషాల పొడగింపుతో పోర్టల్ http://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.**
నియమాలు మరియు నిబంధనలు :
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లి ఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు). 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్‌ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం,